ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల

5★★★ జిల్లా వార్తలు

శనివారం 6 సెప్టెంబరు 2025

- నేడు వినాయకుల నిమజ్జనం..
- సిరిసిల్ల మానేరు వాగులో ప్రత్యేక ఏర్పాట్లు..
- నిమజ్జన శోభాయాత్రకు సర్వం సిద్ధం
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

వీడ్కోలుకు వేళాయే..



నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, ఎస్పీ మహేష్ బీ గితే

సిరిసిల్ల మానేరు వాగులో నిమజ్జన ఏర్పాట్లు

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

ఆది దేవుడు గణపతి నవరాత్రి ఉత్సవాలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. విఘ్నాలను తొలగించే గణనాథుడు, నవరాత్రి ఉత్సవాలను ముగించుకొని భక్తుల జయ జయ ధ్వనాల మధ్య గంగమ్మ ఒడిలోకి చేరుకోవడానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల్లో నవరాత్రి ఉత్సవాలను పూర్తిచేసుకుని ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో నిమజ్జనం నిర్వహించేందుకు భక్తులు సిద్ధమయ్యారు. జిల్లాలో చిన్న విగ్రహాల నుంచి భారీ విగ్రహాల వరకు ప్రతిష్ఠించారు. నిమజ్జనం వేళ చిన్న పొరపాటు పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులతో పాటు చెరువులు, కుంటలు నిండుకుండలా ఉన్నాయి. నిమజ్జనం కోసం చెరువులు, వాగుల వద్ద తాత్కాలిక ఏర్పాట్లు అధికార యంత్రాంగం చేశారు. నిమజ్జనంకు వచ్చే యువజన సంఘాలు, కుల సంఘాలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేస్తున్నారు. జిల్లాలు మున్సిపాలిటీ, అధికారులు, పోలీసులు సమన్వయంతో పనిచేసి నిమజ్జన ఉత్సవానికి అవరోధాలు లేకుండా సిద్ధమయ్యారు. శుక్రవారం సిరిసిల్ల మానేరు బ్రిడ్జి వద్ద నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే పరిశీలించారు. అధికారులకు, పోలీసులకు సూచనలు చేశారు.

● ఉత్సవాలకు రూ 15 కోట్లపైన ఖర్చు..

సిరిసిల్ల మానేరు వాగులో ప్రత్యేక ఏర్పాట్లతో క్రేన్‌లను సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈసారి ఉత్సవాలకు దాదాపు రూ 15 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు అంచనాలు వేశారు. మండపాల వద్ద అన్నదానాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. భారీ సెట్టింగ్‌లు వేశారు. ఉత్సవ నిర్వాహకులు సందడిగా మారాయి. జిల్లా కేంద్రంలో దాదాపు ఒక్కొక్క విగ్రహం రూ లక్ష నుంచి రూ.3 లక్షల వరకు ఖర్చు చేసి భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో చిన్నచిన్న విగ్రహాలకు కొదవ లేదు. భారీ విగ్రహాలే జిల్లా కేంద్రంలో 600 వరకు ఉండగా మండలాలు, గ్రామాల్లో 5 వేలకు పైగానే ఉన్నాయి. చిన్నచిన్న విగ్రహాలు, మండపాలకు కొదవ లేదు. ఏ గ్రామానికి వెళ్లినా ఏ రోడ్డువైపు వెళ్లినా వినాయక విగ్రహాలు దర్శనమిచ్చాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్సవాలను పూర్తి చేసుకున్నారు. సిరిసిల్ల మానేరు వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేశారు. మండలాలు, గ్రామాల్లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లలో భాగస్వాములు అయ్యారు.

● జాగ్రత్తలు పాటించండి

వినాయకుల నిమజ్జనానికి తరలివెళ్లే భక్తులు పలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు, పోలీసులు సూచిస్తున్నారు. నిమజ్జనం వెళ్లే సమయంలో వాహనాలను ఓవర్‌టెక్ చేయవద్దని, రోడ్ల పక్కన నిలపవద్దని సూచనలు చేస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడపవద్దని సూచనలు చేశారు. పిల్లలు, మహిళలు, గర్భిణులు అప్రమత్తంగా ఉండాలని, వాహనాలకు దూరంగా ఉండడం మంచిదన్నారు. నిమజ్జనానికి వెళ్లే వారు ఇంటివద్దనే ఆహారం తిని వెళ్లడం మంచిదని, రోడ్డు పక్కనే తినే ఆహారం వల్ల ఇబ్బందులు కలిగే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

● ముందస్తుగానే నిమజ్జనాలు...

జిల్లాలో వేములవాడలో గురువారం నిమజ్జనం జరుగగా, వివిధ వాణిజ్య సంస్థలు, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వినాయక...

- మిగతా 8లో

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలం మూడపల్లి గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ భవనాలు పలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలుస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగా ప్రభుత్వం తరఫున కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మూడపల్లి గ్రామంతో తనకు 1995 నుంచి అనుబంధం ఉందన్నారు. మూడపల్లి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. మూడపల్లి-హన్మజిపేట, ఎనగల్ గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, కాంగ్రెస్ నాయకులు ముస్కు ముకుందరెడ్డి, బాణాల రవీందర్‌రెడ్డి, పుల్కం లచ్చయ్య, పుల్కం మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన

వేములవాడ టౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతపై వేములవాడ పట్టణంలోని బీసీ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థులకు జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అవగాహన కల్పించారు. మహిళా సాధికారతపై పది రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నంబర్‌ల గురించి వివరించారు. ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, సబ్సిడీ వంట గ్యాస్, షీ టీంలు, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ గురించి ఈ సందర్భంగా వివరించారు. డిజిటల్ టెక్నాలజీ కొంత మంది చేస్తున్న దుర్వినియోగం వల్ల కలుగుతున్న దుష్పరిణామాలు, దుష్ప్రభావాల గురించి వివరించారు. వాటి బారిన పడకుండా ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలో తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కోఆర్డినేటర్ రోజా, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి తదితరులు ఉన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే ఉపాధ్యాయులకు గుర్తింపు

- విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - కలెక్టరేట్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



కలెక్టరేట్‌లో ఉత్తమ ఉపాధ్యాయులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సిరిసిల్ల కలెక్టరేట్, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి) : అంకితభావంతో పనిచేస్తేనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయస్థాయి గుర్తింపునకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా విద్యా శాఖ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలెక్టరేట్‌లో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన చకినాల శ్రీనివాస్, గుర్రంకృష్ణారెడ్డి, కైరి పద్మ, సీహెచ్ సత్తయ్య, గోలి రాధాకిషన్, అరుకాల బాల్‌రెడ్డి, బోగారపు నవీన్, కట్టరవీందర్, గోపుల కొండ శ్రీనివాస్, నూగూరి దేవేందర్, నరహరి నాగమణి, జంగిటి రాజు, పీచు సుభాష్‌రెడ్డి, గుండమనేని మహేందర్‌రావు, డిడిగం స్రవంతి, బద్దం రవీందర్, ఓరుగంటి పద్మకళలను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి విప్ ఆది శ్రీనివాస్ సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోందన్నారు. ఇందులో భాగంగా 11వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందన్నారు. బదిలీలకు అవకాశం కల్పించిందని వివరించారు. ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో అన్ని వర్గాల విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. అలాగే ఏటీసీ సెంటరులను కూడా మంజూరు చేసిందన్నారు. దీంతో విద్యార్థులు యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యత అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతను అందిపుచ్చుకోవాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ఉత్తమ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకుని మిగతా ఉపాధ్యాయులు కూడా కృషి చేసి అవార్డులను స్వీకరించాలన్నారు. ఉపాధ్యాయుల అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపిక కావాలి

జిల్లాలోని ఉపాధ్యాయులు జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలని కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ఆకాంక్షించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలని, విద్యార్థులకు సులభమైన రీతిలో పాఠాలను బోధించాలని అన్నారు. విలువలు, క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. పదో తరగతి ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో నిలిచిందని, జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై విద్యార్థులు, తల్లిదండ్రులు నమ్మకం కలిగేలా బోధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్పర్సన్ వెల్ముల స్వరూపతిరుపతిరెడ్డి, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, జిల్లా విద్యాధికారి వినోద్‌కుమార్, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

- లంబాడీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ధర్నా



సిరిసిల్లలో ధర్నా చేస్తున్న గిరిజనులు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : అసత్య ప్రచారాం చేస్తున్న ఎమ్మెల్యేలను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ లంబాడీ గిరిజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గిరిజనులు ధర్నా పట్టారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక నాయకులు మాట్లాడారు. బంజారా లంబాడీలు సింధు నాగరికత కాలం నుంచే ఈ దేశంలో నివాసులు అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందారన్నారు. జూలై 24న ఎమ్మెల్యేలు సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లంబాడీలను గిరిజన జాబితా నుంచి తొలగించాలని కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారని ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని, రిట్ పిటిషన్‌పై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వైఖరిని వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు సురేష్‌నాయక్, నరేష్ నాయక్, భూక్య జగన్‌లాల్, రెడ్డినాయక్, శర్మన్ నాయక్, రవిలాల్‌నాయక్, బిక్కునాయక్, బిల్లునాయక్, రాజునాయక్, గోపినాయక్, తిరుపతినాయక్, దేశినాయక్, ప్రభునాయక్, ప్రకాష్‌నాయక్, హనుమంతునాయక్, భూపతి నాయక్, సంతోష్‌నా యక్, లాకావత్‌నాయక్, కేపతినాయక్, బిక్కునా యక్, మోతిలాల్ నాయక్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల నడుమ వినాయకుల నిమజ్జనం

బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకాలు 8

నిరుపేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదల సంక్షేమం కోసం కేంద్రంప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంతో నిరుపేద కుటుంబాలపై ఖర్చుల భారం తగ్గుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపీ అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయంతో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలకు లాభం చేకూరుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపు ఈనెల 27నుంచి అమలులోకి వస్తుంద న్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యాన రాంప్రసాద్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, బర్కం వెంకటలక్ష్మీ, పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, అసాని రాంలింగారెడ్డి, వంతడ్పుల సుధాకర్, ల్యాగల భాగయ్య, చొప్పదండి శ్రీనివాస్, పల్లికొండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో మాజీ చైర్మన్ మృతి



మనోహర్‌రావు(ఫైల్)

చందుర్తి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సింగిల్‌విండో మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ చెన్నమనేని మనోహర్‌రావు(92) అనారోగ్యంతో హైదరాబాదులోని తన నివాసంలో శుక్రవారం మృతిచెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం.. మనోహర్‌రావు చందుర్తి సింగి ల్‌విండో చైర్మన్‌గా, తిమ్మాపూర్ సర్పంచ్‌గా 25 సంవత్సరాల పాటు పనిచేశారు. ఆయన భార్య అండలమ్మ 5సంవత్సరాలు సర్పంచ్‌గా కొనసాగారు. గతంలో మూడపల్లి వద్ద, సిరిసిల్లలోని తన నివాసం వద్ద నక్సల్స్ కాల్పులు జరపగా మనోహర్‌రావు తప్పించుకొని ప్రాణాలతో బయటపడ్డారు. తిమ్మాపురంలోని మనోహర్‌రావు ఇంటిని, ట్రాక్టర్ నక్సల్స్ దహనం చేశారు. మనోహర్‌రావు మృతితో మండల బీ ఆర్ఎస్ శ్రేణుల్లో, తిమ్మాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడి భార్య అండాలమ్మ, కుమారుడు కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో ఆందోళన



చందుర్తిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న నాయకులు

చందుర్తి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవో నంబర్ 99ని రద్దు చేయాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా కన్వీనర్ నీరటి శ్రీనివాస్ అన్నారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు మండల కేంద్రంలో శుక్రవారం సమావేశం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నంబర్ 99ద్వారా మాలలకు అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలలను అణచివేస్తున్నారన్నారు. జీవో నంబర్ 99రద్దు చేయాలని కోరుతూ ఈనెల 8న రాష్ట్రంలోని 119 శాసన సభ్యుల క్యాంపు ఆఫీస్‌ల ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల మాలలు అధిక సంఖ్యలో వేములవాడ శాసన సభ్యుడి క్యాంపు ఆఫీస్ ముట్టడికి ఈనెల 8న హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బత్తుల కమలాకర్, మండల కన్వీనర్ ఆశీనిపర్తి, ఏసుకుమార్ గంధం, ప్రదీప్ వివిధ గ్రామాల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, పాకనాటి నవీన్, మాదాసు స్వామి, మాదాసు దేవయ్య, బండ శ్రీనివాస్, బండి ముత్తయ్య, బత్తుల ప్రవీణ్, సంటి ఏలీయా, పురుగుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌గా కొత్త బస్టాండ్ ప్రాంతం



డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న ఖాళీ స్థలం

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో చెత్తాచెదారం, జంతువుల కళేబరాలను వేసి డంపింగ్ యార్డ్‌గా మారుస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించు కోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌తో పాటు అక్కడి పరిసర ప్రాంతాలను సీపీఎం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఆర్టీసీ డిపోను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో చెత్తచెదారం, జంతువుల కళేబరాలను వేయడంతో స్థానిక ప్రజలు దుర్వాసనతో అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ డిపో మేనేజర్, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని, ప్రజా అవసరాలకు ఉపయోగించాలని లేని పక్షంలో సదరు ఖాళీ స్థలం మరో డంపింగ్ యార్డ్‌గా మారి ప్రజల ఆరోగ్యాలకు హానీ కలిగే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకుడు నక్క దేవదాస్, కార్యకర్తలు ఉన్నారు.

రైతులను రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కాపాడుకునేందుకు రైతులను రెచ్చగొడుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య ఆరోపించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మానుక లక్ష్మణ్ యూరియా అందక ఇబ్బందులు పడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంవెనుక పార్టీ నేతల ప్రమేయం ఉందన్నారు. పార్టీ కార్యకర్తను రైతుగా చిత్రీకరించడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనులను సహించలేక తప్పుడు ప్రచారానికి తెరలేపుతున్నారన్నారు.

ఈ సమావేశంలో నాయకులు లక్ష్మారెడ్డి, గౌస్, బాబు, గరిధర్‌రెడ్డి, రాంరెడ్డి, బుచ్చాగౌడ్, కృష్ణారెడ్డి, బాలయ్య, శ్రీనివాస్, రాజ్‌కుమార్, పద్మారెడ్డి పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల బంద్ ప్రశాంతం

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర చౌకధరల దుకాణముల డీలర్ల సంక్షేమ సంఘం కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మా ఆవేదన వ్యక్తం చేస్తూ నిర్వహించిన చౌకధరల దుకాణముల బంద్ ప్రశాంతగా ముగిసింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా చౌకధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెడ్డిమల్ల హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శి వి సత్యనారాయణ, సిరిసిల్ల, వేములవాడ డివిజన్ సంఘాల అధ్యక్షులు మారం మహేష్, రాజేశ్వర్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు నెలకు గౌరవ వేతనం రూ.5వేలు, కమీషన్ కూడా పెంచుతామని హామీనిచ్చిందన్నారు. ఐదు నెలలుగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కమీషన్ డబ్బులు రాక డీలర్లు ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. కేంద్ర కమీషన్, రాష్ట్ర కమీషన్ వేరువేరుగా కాకుండా ఒకే కమీషన్‌గా ప్రతినెల చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంకు విజ్ఞప్తి చేశారు. డీలర్ల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసం డీలర్ల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లాలో బంద్ పాటించామని సహకరించినందుకు జిల్లా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

పాము కాటుతో బాలిక మృతి



దీప్తిక(ఫైల్)

చొప్పదండి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుగట్ట గ్రామంలో పాము కాటుతో బాలిక మృతిచెందింది. గ్రామానికి చెందిన గర్వంద దీప్తిక(12) చొప్పదండిలోని ఒక ప్రైవేట్‌పాఠశాలలో 7వతరగతి చదువుతోంది. శుక్రవారం గ్రామంలో తన తండ్రి నడపుతున్న కిరాణ దుకాణంలో ఉండగా గర్వంద దీప్తికను పాము కుడికాలి మడమపై కాటువేసింది. పక్కనే ఉన్న పెద్దకూతురు దర్శిక చూసి ఎదురింట్లో ఉన్న వారి బాబాయ్ సంతోష్‌కి తెలిపింది. వెంటనే సంతోష్ వచ్చి చూసి తన నగునూరులోని ప్రతిమ హాస్పిటల్‌కు తరలించగా చికిత్సపొందుతూ దీప్తిక మరణించింది. తండ్రి రవీందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చెరువులో గల్లంతైన అనిల్ మృతదేహం లభ్యం



అనిల్(ఫైల్)

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పందిల్లశివారులో చెరువులో గల్లంతైన దబ్బేట అనిల్(30) మృతదేహం లభించింది. గురువారం దబ్బేట రాధ అంత్యక్రియలకు హాజరైన అనిల్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. రాత్రి వరకు జాలర్లు గాలించినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం ఉదయం చెరువులో మరోసారి గాలించగా ఆయన మృతదేహం కనిపించింది. ఎస్‌ఐ వెంకటేష్, తహసీల్దార్ జగదీష్‌రావు పర్యవేక్షణలో అనిల్ శవాన్ని చెరువు నుంచి బయటకు తీసి, పంచనామా చేసి కుటుంబ సభ్యులకు అందించారు. మృతునికిభార్య ఉమతోపాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి భార్య ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కూనారం-పెద్దరాత్‌పల్లికి తారు రోడ్డు మంజూరు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కూనారం నుంచి పెద్దరాత్‌పల్లి చెంచుకాలనీ వరకు తారురోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రూ.10కోట్లు మంజూరు చేయించినట్లు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ తెలిపారు. గతంలో రహదారి నిర్మాణానికి సర్వే జరిగినా నిధులు మంజూరు కాలేదు. ఎమ్మెల్యే చొరవతో నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధికి వందల కోట్ల నిధులు తీసుకువస్తున్న ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ డీలర్ల సమ్మె విజయవంతం

ఎలిగేడు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన రేషన్ డీలర్ల ఒక రోజు సమ్మె విజయవంతమైందని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు సంకనపల్లి రాజయ్య, జిల్లా నాయకులు వేల్పూరి అశోక్ రావు తెలిపారు. రోజు రోజుకి రేషన్‌దుకాణాల అద్దెలు, కరెంటు బిల్లులు, ఇంటర్నెట్, హమాలీ చార్జీలు, గుమస్తాల చార్జీలు పెరిగి డీలర్లకు భారంగా మారుతున్నాయని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.5వేలు, కమీషన్ పెంపు హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు దాటినా ఇప్పటివరకు డీలర్ల సమస్యలను పరిష్కరించ లేదన్నారు. ఐదునెలల కమీషన్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. నాయకులు శంకర్, రమాదేవి, ఐట్ల శ్రీనివాస్, పుల్యాల సరిత, రవీందర్ రెడ్డి, సువర్ణ, రాజమ్మ, తిరుపతి తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

రేపు సంపూర్ణ చంద్ర గ్రహణం

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : భాద్రపద శుక్ల పౌర్ణమి ఆదివారం రాహుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించనుంది. ఇది దేశమంతటా స్పష్టంగా కనిపిస్తుంది. రాత్రి 10 గంటలకు స్పర్శకాలంతో ప్రారంభమై అర్ధరాత్రి 1-26 గంటలకు పూర్తి కానుంది. పూర్తి గ్రహణ పుణ్య కాలం 3-29 గంటలు కాగా, సంపూర్ణ చంద్ర గ్రహణ బింబ దర్శనకాలం 1-22 గంటలు. మధ్యాహ్నం ఒంటిగంట వరకే భోజనాలు పూర్తి చేసుకోవాలని, ఉదయం పూజల అనంతరం ఆలయాలు మూసివేయాలని, తిరిగి సోమవారం సుప్రభాత సేవ, పూజలకు ముందు ఆలయాలను శుద్ధిచేసి సంప్రోక్షణ జరుపాలని స్థానిక పండితులు చెబుతున్నారు. వృద్ధులు, పిల్లలు, షుగర్ వంటి రోగగ్రస్తులు, గర్భిణులు మాత్రం ఆదివారం సాయంత్రం 5 గంటల లోపు అల్పాహారం చేయవచ్చని, చేతనైన వారు గ్రహణ పట్టు, విడుపు స్నానాలు ఆచరించాలని పేర్కొంటున్నారు. పౌర్ణమి నాడు పితృ కార్యాలు ఆచరించవచ్చని, గర్భిణులు ఇళ్లలో ఉండి తమ పనులు చేసుకోవచ్చని తెలిపారు.

మోడల్ స్కూల్ వరకు.. బస్సు నడిపించరూ..

● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ● నిత్యం అర కిలోమీటరు కాలి నడక

కొడిమ్యాల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు రవాణా సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యను అభ్యసిస్తారు. వేములవాడ నుంచి వచ్చే రెగ్యులర్ ఆర్టీసీబస్సులో నిత్యం మండలంలోని తిప్పయ్యపల్లి, నల్లగొండ, చెప్యాల, రామకిష్టాపూర్ గ్రామలకు చెందిన సుమారు 30 మంది విద్యార్థులు మోడల్‌స్కూల్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. మండలంలోని పూడూర్, గౌరాపూర్, అప్పారావుపేట, ఆరెపల్లి గ్రామాలకు చెందిన సుమారు 50 విద్యార్థులు ఆటోలలో మోడల్ స్కూల్‌కు చేరుకుంటారు. మండలంలోని సూరంపేట, దమ్మయ్యపేట, శనివారంపేట, హిమ్మతురావుపేట, రాంసాగర్, డబ్బుతిమ్మయ్యపల్లి, చింతల్లపల్లి గ్రామాల నుంచి విద్యార్థులు కూడా ప్రైవేటు వాహనాల్లో పాఠశాలకు వస్తుంటారు. ఆటోలలో స్కూల్‌కు రావాలంటే ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి పాఠశాలకు రాలేకపోతున్నామని పేర్కొంటున్నారు. ఆర్టీసీ అధికారులు ఉచిత బస్సు నడపక పోవటంతో విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొందరు విద్యార్థులు రెగ్యులర్ బస్సులలో వచ్చి ఫారెస్టు ఆఫీసు నుంచి వ్యయప్రయాలతో సుమారు అర కిలోమీటరు నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్నారు. సాయంత్రం స్కూల్ నుంచి ఫారెస్టు ఆఫీసు వరకు విద్యార్థులు నడిచి వెళ్లి బస్సులో తమ గ్రామాలకు వెళ్తుంటారు. గతంలో మోడల్ స్కూల్ బస్సును వరకు నడిపిన ఆర్టీసీ అధికారులు ఇప్పుడు నడపక పోవటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసున్నారు. మోడల్ స్కూల్ వరకు ఆర్టీ బస్సు నడిపే విధంగా చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



మోడల్ స్కూల్‌కు నడుచుకుంటు వెళుతున్న విద్యార్థులు



ఫారెస్టు ఆఫీసు వద్ద బస్సు దిగిన విద్యార్థులు

మోడల్ స్కూల్ వరకు బస్సు నడపాలి

బోగ రాకేష్, బీజేపీ నాయకుడు



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వరకు ఆర్టీసీ బస్సును నడపాలి. మోడల్ స్కూల్‌కు ప్రత్యేకంగా బస్సు కేటాయించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ పాఠశాలకు వస్తున్నారు. ఆటోలలో, ఇతర ప్రైవేటు వాహనాల్లో వస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల వరకు ఆర్టీసీ బస్సు నడపాలి.

మద్యం బాటిళ్ల పట్టివేత

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌రూరల్ మండలం బొమ్మకల్‌శివారులోని ఓఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా సీఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టుకున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా గురు,శుక్రవారాల్లో మద్యం విక్రయాలను నిషేధిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బొమ్మకల్ శివారులోని అశ్వత్థామ ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్‌లో గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. రూ.10వేల విలువైన 56 మద్యం బాటిళ్లు పట్టుకున్నారు. మద్యం సీజ్ చేసినట్లు, నిందితుడు బెజ్జంకి శివశంకర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బెల్ట్‌షాప్‌పై పోలీసుల దాడి

తంగళ్లపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం తాడురు గ్రామంలో పోలీసులు బెల్ట్‌షాప్‌పై దాడి నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఉపేంద్రచారి తెలిపారు. శుక్రవారం రాత్రి ఎస్‌ఐ తన సిబ్బందితో దాడి చేసి బెల్ట్‌షాప్ నిర్వహకుడు చర్లపల్లి అమరేందర్‌పై కేసు నమోదుచేసి రూ.7700 మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

శంకరపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయనతెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలంలోని గద్దపాక వాగు నుంచి ఇసుకరవాణా చేస్తుండగా కాచాపూర్ గ్రామశివారులో పట్టుకున్నామన్నారు. అక్రమంగా తరలిస్తుండడంతో ఇసుకట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలని నిరసన

హుజూరాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్‌పట్టణంలోని ఏరియాఆస్పత్రి ఎదుట శుక్రవారం పెండింగ్‌లో ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరునెలలుగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు పెడితే చర్యలు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో నిరాధారమైన పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ వెంకటేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఇసుగాల రాములు అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీసర్పంచ్ మాదాసు సతీష్‌లు తనభూమిని ఇతరులకు మార్పిడి చేశారని ఫ్లకార్డుతో నిరసన వ్యక్తంచేశాడు. ఈవిషయమై మాజీ సర్పంచ్ ఫిర్యాదుచేయగా విచారణ జరిపిన రాములును ఎస్‌ఐ తహసీల్దార్ జగదీశ్వర్ ఎదుట బైండోవర్ చేశామన్నారు.

వినాయక నిమజ్జన వేడుకల్లో ఘర్షణ

● నలుగురిపై కేసు

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకల్లో చోటు చేసుకున్న ఘర్షణలో అదే గ్రామానికి చెందిన గోగుల రామకృష్ణ, విజయ్, కొమిరె అరవింద్, సుభాష్‌పై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ లక్ష్మణ్ శుక్రవారం తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న వేడుకల్లో యువకులు గొడవకు దిగారని పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ వివరించారు.

ఒకే రోజు రెండు సాధారణ ప్రసవాలు

గంగాధర, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గంగాధర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రెండు సాధారణ ప్రసవాలు జరిపినట్లు వైద్యాధికారి శ్వేత తెలిపారు. టీ రవళి, జమున ప్రసవానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యాధికారి ఇద్దరికి సాధారణ ప్రసవాలు జరపగా రవళికి కూతురు, జమునకు బాబు జన్మించారు. తల్లీ,బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు.

ఇందిరానగర్‌లో పరస్పర దాడులు

● వినాయక మండపానికి కారు ఢీకొనడంతో తలెత్తిన వివాదం
● పోలీసులకు ఇరువర్గాల ఫిర్యాదు



సంఘటనపై విచారిస్తున్న ఎస్సై ఉపేంద్రచారి

తంగళ్లపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వినాయక మండపానికి కారు ఢీకొనడంతో తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి తంగళ్లపల్లి మండలం ఇందిరనగర్‌లో వినాయక మండపానికి కరుణాకర్ అనే వ్యక్తి కారు ఢీకొనడంతో వివాదం తలెత్తింది. ఇందిరనగర్‌కు చెందిన శ్యాం అనేవ్యక్తి జోక్యం చేసుకుని మందలించడంతో తాత్కాలికంగా గొడవ సద్దుమణిగింది. అర్ధరాత్రి కరుణాకర్ మరో ఇద్దరు వ్యక్తులతో అక్కడికి చేరుకొని గొడవ పడడంతో ఘర్షణకు దారితీసింది. ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకుంటున్న క్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని పంపించివేశారు. శుక్రవారం తెల్లవారు జామున మరోమారు సుమారు 20 మంది ఇందిరనగర్‌కు చేరుకొని శ్యాం ఇంటిపై దాడికి దిగారు. శ్యాం ఇంట్లో లేకపోవడంతో అదే వీధిలో ఉన్న మరోవ్యక్తిపై దాడికి దిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనపై శ్యాం భార్య శ్రీలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కరుణాకర్, సూర హరీష్, మంగల నర్సింహ, మంగళ ప్రసాద్, దండుగుల రామకృష్ణ, గుంజె రంగయ్య, జలపతి చింటు, జలపతి కుమార్‌లతో పాటు మరికొంత మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఉపేంద్రచారి తెలిపారు. అలాగే శ్యాం తనపై సీసాతో దాడిచేసి చంపుతామని బెదిరించాడని పోతుగంటి కరుణకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు శ్యాంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆర్‌ఎంపీ ఇంటి ఎదుట బాధితుల ఆందోళన



ఆర్‌ఎంపీ వైద్యుడి ఇంటి ఎదుట బైఠాయించిన బాధితులు

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్‌ఎంపీ వైద్యంతోనే ఆంజనేయులు మృతి చెందాడని బంధువులు, కుటుంబ సభ్యులు శుక్రవారం వైద్యుడి ఇంటి ఎదుట బైఠాయించారు. మండలంలోని చీకురాయి గ్రామానికి చెందిన మొండెద్దుల ఆంజనేయులు జ్వరం రావడంతో గతనెల 25న ఆర్‌ఎంపీ వద్దకు వెళ్లాడు. అతడు ఇంజక్షన్ వికటించి మృతిచెందాడని బంధవులు ఆరోపిస్తున్నారు. పదిరోజుల అనంతరం మృతుడి కుటుంబసభ్యులు ఆర్‌ఎంపీ ఇంటిఎదుట ఆందోళనకు దిగారు. సంఘటన స్థలానికి పెద్దపల్లి రూరల్ పోలీసులు చేరుకొని విచారణ చేపడుతున్నారు.

సైబర్ క్రైమ్స్ నివారణ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

రామడుగు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): 'సరైన అవగాహనతోనే సైబర్ క్రైమ్స్ నివారణ' అనే పోస్టర్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామానికి చెందిన సైబర్ సత్యాగ్రహ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ యువజన అవార్డుగ్రహీత గజ్జె అశోక్ రూపొందించిన పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లాకార్యదర్శి వేముండ్ల కుమార్, జేరిపోతుల పోచయ్య, జేరిపోతుల నర్సయ్య, జేరిపోతుల మహేష్, గజ్జెల నవీన్ కుమార్, అజయ్ జేరిపోతులు, వెంకటేశ్ జేరిపోతుల, సతీష్ జేరిపోతుల, చందు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

కరీంనగర్ రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగర శివారు తీగలగుట్టపల్లి నుంచి వల్లంపహాడ్‌కు వెళ్లే దారిలో మూల మలుపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. హెచ్చరికబోర్డులు, కంచెను ఏర్పాటు చేయక పోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని, సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, గ్రామస్థులు కోరుతున్నారు.



మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

మత్తు మందు చల్లి చోరీకి యత్నం

● ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు



నిందితులను అరెస్టు చూపుతున్న కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మత్తు మందు చల్లి చోరీకి యత్నించిన ఇద్దరిని పోలీసులు అరెస్టుచేశారు. ఘటన వివరాలను రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి వెల్లడించారు. పెద్దపల్లిజిల్లా ఓదెల మండలం నాంసానిపల్లికి చెందిన నగావత్‌సరోజ అనా రోగ్యంతో గురువారం సాయంత్రం కరీంనగర్ శివారులోని చల్మెడ ఆస్పత్రికి చికిత్సకోసం వచ్చింది. మూత్రశాల ఎక్కడని అక్కడే పక్కన బురఖాలో ఉన్న ఇద్దరిని అడిగింది. దారి చూపించిన ఆ ఇద్దరు వెంటే వెళ్లారు. సరోజ ముఖంపై మత్తు మందు స్ప్రే చేశారు. ఆమె కిందపడిపోగానే మెడలోని బంగారు పుస్తెలతాడును తెంపేందుకు ప్రయత్నించారు. ఇంతలోనే సరోజ మేలుకొని పెద్దగా అరవడంతో అక్కడినుంచి పరార య్యారు. దీనిపై బాధితురాలు కరీంనగర్‌రూరల్ పోలీసుల కు ఫిర్యాదు చేసింది. నిందితుల కోసం గాలిస్తుండగా శుక్రవారం ఉదయం బొమ్మకల్ శివారులోని కోకోకోలా దాబాసమీపంలో బురఖా ధరించిన ఇద్దరు అనుమానాస్పదంగా తిరుగు తున్నట్లు స్థానికులద్వారా సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకొని వారినిఅరెస్టు చేశారు. వారిలో ఒకమగ వ్యక్తి బురఖా ధరించి ఉండడంతో పోలీసులు ఖంగు తిన్నారు. ఇద్దరిని విచారించగా సిరిసిల్లకు చెందిన ఎండీ మీరాజున్నీసా(39), చిప్ప సాయినాథ్(24) గా వెల్లడైంది. వారినుంచి మత్తుమందు స్ప్రే, 2సెల్‌ఫోన్‌లు, 3,800 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. గంటల వ్యవధిలో నిందితులను పట్టుకున్న సీఐ నిరం జన్‌రెడ్డి, సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఏసీపీ విజయ్ కుమార్ అభినందించారు. చల్మెడ ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది నిందితులను పట్టుకుని పోలీసులకు అప్పగించి నట్లు సమాచారం.

● టీవీలో క్రైం పోర్టల్ సీరియల్ చూసి...

టీవీలో ఓక్రైంపోర్టల్ సీరియల్‌లో మహిళపై మత్తు మందు స్ప్రేచేసి స్పృహ కోల్పోగానే ఆమె ఒంటిపై బంగారం చోరీ చేసిన ఘటనను చూసి ఆదే మాదిరిగా ప్రయత్నించినట్లు నిందితురాలు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సీఐ తెలిపారు. గతంలో ఇదే ఆసుపత్రిలో ఒకసారి ప్రయత్నించగా సాధ్యంకాలేదని, రెండోసారి చేసి పోలీసులకు పట్టుబడిందని పేర్కొన్నారు. మత్తుమందుతో స్ప్రేచేసి దొంగతనాలు సులువుగా చేయవచ్చని భావించిన నిందితురాలు తన ఇంటి పక్కనే ఉంటున్న సాయినాథ్‌తో చోరీకి పథకం రచించినట్లు తెలిపారు.

కోతుల దాడిలో వ్యక్తికి గాయాలు



కోతుల దాడిలో గాయపడిన సారయ్య

హుజూరాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలోని పోచమ్మవాడలో ఓవ్యక్తిపై శుక్రవారం కోతుల దాడిచేసి గాయపరిచాయి. తాళ్లపల్లి సారయ్య అనేవ్యక్తి ఇంటి ఎదుట నిలుచోని ఉండగా, ఒకేసారిగా కోతులు దాడిచేసి కరిచాయి. దీంతో సారయ్యకు గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం అతన్ని హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. హుజూరాబాద్ పట్టణంలో కోతుల బెడద రోజురోజుకూ ఎక్కువ అవుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడు తున్నారు. మున్సిపల్ అధికారులు కోతులను పట్టి దూరంగా వదిలిపెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

రైతుల చేతిలో కొండచిలువ హతం



చనిపోయిన కొండచిలువ

ఇల్లంతకుంట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో వ్యవసాయ పొలాల మధ్య కనిపించిన కొండచిలువను గ్రామస్థులు కొట్టిచంపారు. గ్రామస్థుల కథనం ప్రకారం.. దర్శనం కొమురయ్య అనే రైతు శుక్రవారం తన వ్యవసాయ బావివద్దకు వెళ్లాడు. వరిచేనులో బాగా కదిలిక అనిపించడంతో చూడగా కొండచిలువ కనిపించింది. దీనితో తోటి రైతులకు చెప్పడంతో వారంతా ఏకమై కొండచిలువను కొట్టిచంపారు. గ్రామంలోని వ్యవసాయ బావుల వద్దకు ఇటీవల కొండచిలువలు తరచూ వస్తున్నాయని రైతులు పేర్కొన్నారు.

రైతుపై కేసు నమోదు

● ఠాణాకు తరలివెళ్లిన రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రైతు మానుక లక్ష్మణ్‌పై స్థానిక కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు శుక్రవారం తెలిపారు. వారి కథనం మేరకు.. ఈనెల 4న యూరియా కోసం స్థానిక ప్యాక్స్ ఆధ్వర్యంలోని గోదాం వద్దకు రైతు లక్ష్మణ్ వెళ్లాడు. అక్కడ భారీసంఖ్యలో రైతులు బారులు తీరారు. దాంతో సహనం కోల్పోయిన రైతు లక్ష్మణ్ సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అదేరోజు రాత్రి కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ నిమిత్తం శుక్రవారం రైతు లక్ష్మణ్ ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు ఆయనకు మద్దతుగా ఠాణాకు తరలివెళ్లారు. అధికసంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. యూరియా సరఫరా కావడం లేదని ఆవేశంలో మాట్లాడితే రైతుపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడం అన్యాయమన్నారు. రైతుపై కేసు నమోదు చేయడం సరి కాదని వాపోయారు. ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తారా..? అని వాగ్వాదానికి దిగారు. పోలీసులు సర్ది చెప్పడంతో రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు వెనుదిరిగారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు రైతులతో కలిసి విలేకరుతో మాట్లాడారు. సకాలంలో యూరియా అందక రైతు లక్ష్మణ్ తన ఆవేదనను వెళ్లబోసుకుంటే కేసు నమోదుచేయడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేస్తోందని మండి పడ్డారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, నాయకులు పర్శరాములు, నర్సింహారెడ్డి, రాజం, రమేశ్, నర్సింలు, రైతులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు, నాయకులు

మనస్తాపంతో బాలుడి ఆత్మహత్య

మెట్‌పల్లిటౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హన్‌మాన్ నగర్‌లోని వినాయక మండపం వద్ద యూత్ సభ్యుల మధ్య జరిగిన చిన్న గొడవలో మనస్తాపానికి గురైన కాలనీకి చెందిన కైరకొండ మనోజ్ (15) అనే బాలుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రోజున నిమజ్జన ఉత్సవానికి సంబంధించి డబ్బులు విషయంలో మనస్పర్థలు రాగా బాలుడు నింద భరించలేక ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి.

పెద్దాపూర్ గ్రామైక్య సంఘం మహిళకు అరుదైన గుర్తింపు

సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న విజయ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న విజయ

జూలపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పెద్దాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి నర్సింహస్వామి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు దొమ్మటి విజయ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసపత్రాన్ని అందుకొన్నారు. సంఘం అభివృద్ధికి చేస్తున్న విశేష కృషిని గుర్తించిన అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన గురుపూజోత్సవంలో సీఎం విజయను అభినందిస్తూ ప్రశంసపత్రాన్ని అందజేశారు. మహిళా సంఘాల ప్రదినిధులు, మహిళలు, అధికారులు ఏపీఎం సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.

విఘ్నేశ్వరుడికి మహానైవేద్యం

సిరిసిల్ల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి):విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడికి మహానైవేద్యాల (బోగాలు)ను సమర్పించారు. శుక్రవారం సాయంత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యాకపరమేశ్వరీ ఆలయం, పెద్దబజార్‌లోని హనుమాన్ దేవాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి దాదాపు 300పైగా రకాలతో నైవేద్యాలను సమర్పించారు. మహిళలు కూరగాయలు, స్వీట్లతో తయారుచేసిన వినాయక ఆకృతులు ఆకర్షించాయి.



వినాయకుడికి సమర్పించిన మహానైవేద్యం

బాల సాహితీవేత్త 'కందేపి'కి పురస్కారం



రాణి ప్రసాద్ పురస్కారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే ప్రసాద్

సిరిసిల్ల సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్లకు చెందిన బాలసాహితీవేత్త డాక్టర్ కందేపి రాణిప్రసాద్‌ను ఉపాధ్యాయ పురస్కారంతో సత్కరించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో కృష్ణా జిల్లా రచయితల సంఘం, మండలి వెంకటకృష్ణారావు శత జయంతి కమిటీ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించారు. డాక్టర్ రాణిప్రసాద్ సాహిత్యంతో పాటు విద్యారంగంలో చేస్తున్న విశేష కృషికి పురస్కారాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రసాద్, నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్సలర్ వీఎస్‌రావులు అందించారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్, కార్యదర్శి సుబ్బారావు పాల్గొన్నారు.

కొండగట్టులో కేరళ ఐఎఫ్ఎస్ అధికారి

మల్యాల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేరళ రాష్ట్ర ఐఎఫ్ఎస్ అధికారి వేలూరి నరేంద్రనాథ్ శుక్రవారం కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకున్నారు. అధికారులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలుకగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు అంజనేయస్వామి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. తెలంగాణ సీఎంవో సెక్యూరిటీ వింగ్ అధికారి వాసుదేవరెడ్డి శుక్రవారం ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.



ఆలయంలో కుటుంబ సభ్యులతో ఐఎఫ్ఎస్ అధికారి

నిలకడగా ఎల్ఎండీ నీటిమట్టం

దిగువకు కొనసాగుతున్న నీటి విడుదల

తిమ్మాపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పరిధిలోని దిగువ మానేరు జలాశయంలో నీటిమట్టం నిలకడగా కొనసాగుతోంది. ఎల్ఎండీ పూర్తి స్థాయి నీటి మట్టం 24.034టీఎంసీలు కాగా శుక్రవారం రాత్రి 22.707 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 3వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా మిషన్‌భగీరథ, ఆవిరిరూపంలో 305 క్యూసెక్కులు మొత్తం 3305క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లో వెలుతోంది. అదేవిధంగా ఎగువ కాకతీయకాలువ ద్వారా నుంచి 1400 క్యూసెక్కులు, మిడ్‌మానేరు నుంచి 1000 క్యూసెక్కులు, మోయతుమ్మెద వాగు నుంచి 905క్యూసెక్కులు మొత్తం 3305 క్యూసెక్కులు ఎల్ఎండీలోకి ఇన్‌ఫ్లో వస్తోంది.

శ్రీరాంసాగర్‌కు తగ్గిన వరద

జగిత్యాల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి):శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు శుక్రవారం తగ్గింది. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 70,188 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా తొమ్మిది గేట్లు ఎత్తి 24,950 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరికి వదులుతున్నారు. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 76.104 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి కొనసాగుతున్న ఎత్తిపోతలు

ఇల్లంతకుంట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి):మండలంలోని అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి నాలుగు పంపుల ద్వారా నీటి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 2.93టీఎంసీలకు నీరు చేరుకుంది. మధ్యమానేరు ద్వారా 12800 క్యూసెక్కుల నీరు వస్తుండగా, ఎగువన ఉన్న రంగనాయక సాగర్‌కు 9900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

మిడ్ మానేరుకు కొనసాగుతున్న ఇన్ ఫ్లో

బోయినపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): శ్రీ రాజరాజేశ్వర జలాశయనికి (మిడ్ మానేరు) ప్రాజెక్టు శుక్రవారం 14600 ఇన్‌ఫ్లో కొసాగుతోంది. ఎస్సారెస్పీ నుంచి వరద కాలువ ద్వారా 14000 క్యూసెక్కులు మానేరు, ములవాగు ద్వారా 600 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. మిడ్ మానేరు ప్రాజెక్టు నుంచి దిగువ ఉన్న ఎల్ఎండీ ప్రాజెక్టుకు ఒక గేట్ ద్వారా వెయ్యి క్యూసెక్కులు, ప్యాకేజీ 10లోని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 12800 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318 మీటర్లకు ప్రస్తుతం 317.48 ఉంది. నిలువ సామర్థ్యం 27.55 టీఎంసీలకు 26.221 టీఎంసీల మేరకు నీరు నిల్వ ఉంది.

పారిశుధ్య కార్మికుడికి గాయాలు

హుజూరాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్‌లో నిమజ్జన ఏర్పాట్లలో ఉన్న మురారి అనే పారిశుధ్య కార్మికుడు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. మురారి స్కూటీని వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడగా వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

నేడు అనంత పద్మనాభస్వామి వ్రతం

ఏర్పాట్లు చేస్తున్న దేవాదాయశాఖ అధికారులు

సుల్తానాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అనంత పద్మనాభ స్వామి వ్రతానికి భక్తులు సన్నద్ధమవుతున్నారు. యేటా బాద్రపద శుక్ల చతుర్థశి రోజు జరుపుకునే వ్రతం అనంత చతుర్ధశి వ్రతం, అనంత పద్మనాభ వ్రతంగా పిలుస్తారు. ఈ వ్రతాన్ని శనివారం జరుపుకోనున్నారు. మానవులు తనను అనంత సంసార సంద్రంలో నుంచి ఉద్ధరించమని అనంత పద్మనాభుడిని వేడుకుంటారు. అలా వేడుకొంటూ చేసే వ్రతమే అనంత పద్మనాభస్వామి వ్రతం. అనంతుడు అంటే ఆదిశేషుడు. విష్ణువునకు అనంత శయనుడు అని పేరు. కాలానికి, ఆదిశేషుడికి, విష్ణువునకు అవినాభావ సంబంధాన్ని తెలిపే ఈ వ్రతం ఎందరికో ఆరాధ్యంగా మారింది.

నీరుకుల్లలో ప్రత్యేక పూజలు

నీరుకుల్లలోని భూ నీలసమేత రంగనాయక స్వామి ఆలయంలో శనివారం పద్మనాభస్వామి వ్రతాలు నిర్వహించనున్నారు. ఈ వ్రతాలకు దేవాదాయ శాఖతోపాటు ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు దశాబ్దాలుగా నీరుకుల్లలోని మానేటి రంగనాయక స్వామి ఆలయంలో అనంత పద్మనాభ వ్రతాలు జరుపుకుంటున్నారు. ఇక్కడ వ్రతాలు జరుపుకునేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు సరిహద్దు రాష్ట్రాలకు చెందిన భక్తులు ఇక్కడికి వస్తారు. రంగనాయక స్వామి వారు శయనించిన విగ్రరూపకంగా ఉంటే, కేరళలోని అనంత పద్మనాభ స్వామి వారిని పోలిన విధంగా స్వామి ఇక్కడ భక్తులకు దర్శనం ఇస్తారు. మానేటి నది ఒడ్డున స్వయంభూగా వెలసి మానేటి రంగనాథుడిగా ప్రసిద్ధి చెంది పూజలందుకుంటున్నాడు. శనివారం చతుర్థశి ఉదయం 6.30 నుంచి అనంత పద్మనాభ వ్రతం, కోటి వత్తుల నోము నిర్వహిస్తున్నారు. భక్తులకు అల్పాహారం, అన్న దానం ఏర్పాటు చేస్తున్నారు. వ్రతాలు అనంతరం భక్తులు పెద్ద మట్టి పాత్రతో కూడిన ప్రమిదలో కోటి వత్తులు వేసి నెయ్యితో వెలిగిస్తారు. వ్రతం సందర్భంగా స్వామి వారికి నూతన వస్త్రాలు సమర్పించడం, ధానధర్మాలు చేస్తారు. భక్తులకు ఏర్పాట్లు చేసినట్లు ఈవో శంకర్ తెలిపారు.



శ్రీభూనీల సమేత రంగనాయక స్వామి ఆలయం

రాళ్లవాగు కుడికాలువ గండి పూడ్చివేత



గండికి మరమ్మతు చేస్తున్న రైతులు

కథలాపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భూషణరావుపేట శివారులో ఉన్న రాళ్ళవాగు కుడికాలువకు ఇటీవల వర్షాలకు గండి పడి నీరంతా వృథాగా పోతున్న నేపథ్యంలో రైతులు మరమ్మతులు చేపట్టారు. గతంలో ఇప్పటికే ఈ ప్రాంతంలో నాలుగు సార్లు గండిపడి ప్రాజెక్ట్ నుంచి వచ్చే నీరు వాగులోకి పడి పోతోంది. దీంతో చివరి ఆయకట్టు రైతులకు నీరు అందే పరిస్థితి లేకుండా పోయింది. ఈ క్రమంలో గండిని పూడ్చుకునేందుకు రైతులు ముందుకు వచ్చారు. శుక్రవారం విరాళాలు పోగు చేసుకుని ట్రాక్టర్లతో మట్టి పోసుకుని గండిని పూడ్చి వేశారు. తరచూ గండిపడి ఇబ్బందికరంగా మారుతున్నందున రాయితో తెట్టె ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. గండిపడ్డ ప్రదేశాన్ని కమ్మర్ పల్లి ఇరిగేషన్ డీఈఈ, ఏఈలు పరిశీలించగా ప్రకృతి వైపరీత్యాలు, వరదల నష్టం కింద కొంత నిధులు కేటాయించాలని రైతులు కోరారు.

గులాం చెరువు బుంగ..

గంభీరావుపేట: మండలంలోని ముస్తాఫనగర్ పరిధిలోని గులాం చెరువు బుంగను శుక్రవారం పూడ్చి వేశారు. తూం భాగంలో బుంగ పడి నీరు వృథాగా పోతోంది. ఈ విషయమై రైతులు ఇరిగేషన్ అధికారులకు చెప్పడంతో ఎమర్జెన్సీ మరమ్మతులకు నిధులు లేవని చెప్పడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకుడు శివంది దేవందర్ నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన జేసీబీని పంపించగా బుంగను పూడ్చి వేశారు. రైతులు రాజం, దేవయ్య, నాగరాజు, స్వామి, తిరుపతి, రాజలింగం, నాయకులు విష్ణు ఉన్నారు.

పింఛన్‌లు పెంచేంత వరకు ఉద్యమిస్తాం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ



గంగాధరలో మాట్లాడుతున్న మంద క్రిష్ణ మాదిగ

మానకొండూర్/గంగాధర, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వికలాంగులకు, చేయూత పెన్షన్‌దారులకు కొత్త పింఛన్‌లు పెంచేంత వరకు రేవంత్‌రెడ్డి సర్కార్‌పై ఉద్యమిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మానకొండూర్, గంగాధరలో నియోజకవర్గ పింఛన్‌దారులతో శుక్రవారం మహాగర్జన సన్నాహక సదస్సు జరిగింది. ఈ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలోని పింఛన్‌దారులందరికి పింఛన్‌లు పెంచుతామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చాడని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటై 21నెలలు దాటినా పింఛన్‌లను పెంచక పెన్షన్‌దారులను సీఎం మోసం చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలోని మండలాలు, జిల్లాలు, అన్ని రోడ్లపై పైకి వికలాంగులు, చేయూత పెన్షన్‌దారులకు పెంచేంత వరకు ధర్నాలు, దిగ్బంధాలు, రాస్తారోకోలు చేసి పింఛన్ సాధించుకుందామన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కపల్లి పౌల్, ఎనగందుల శ్రీనివాస్, మల్లేశం, రాజయ్య, సుదర్శన్, గంగాధరలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, చిలుముల రాజయ్య, వికలాంగులు, చేయూత పింఛన్‌దారులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకులకు అవార్డుల ప్రదానం



అవార్డు అందుకుంటున్న డాక్టర్ కోడూరి శ్రీవాణి, డాక్టర్ కాంపల్లి అర్జున్, భరత్‌రెడ్డి

గణేశ్‌నగర్/ఎలిగేడు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికైన జిల్లా వాసులు అవార్డులు అందుకున్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభా గపు అధిపతి డాక్టర్ కోడూరి శ్రీవాణికి హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక శిల్పారామంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా, ఎమ్మెల్సీ పి. శ్రీపాల్‌రెడ్డి, ఎస్‌యూ వైస్ చాన్సలర్ ప్రొఫె సర్ ఉమేష్ కుమార్ అవార్డు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, వీసీ ఓఎస్‌డీ డాక్టర్ హరికాంత్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

అవార్డు అందుకున్న కాంపల్లి అర్జున్

కరీంనగర్ ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో వాణిజ్య విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వ ర్తిస్తున్న డాక్టర్ కాంపల్లి అర్జున్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్, అకడమిక్స్ గైడెన్స్ ఆఫీసర్ బాల భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, జీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యుడు బ్రిజేష్ అభినందనలు తెలిపారు.

భరత్‌రెడ్డికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు ప్రదానం

మంథని, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గీట్ల భరత్‌రెడ్డి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును హైదరాబాద్‌లో విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన చేతుల మీదుగా శుక్ర వారం అందుకున్నారు. శిల్పా కళా వేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన అవార్డుతోపాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. భరత్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు రావడంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సాయుధ పోరాట ఉత్సవాలు విజయవంతం చేయాలి

సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

కోరుట్ల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతు సాయుధ పోరాట ఉత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సి ప్రభాకర్ భవనంలో జిల్లా కార్యదర్శి ములుగురి హన్మంత్ అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా సమవేశానికి చాడ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ నెల 11 నుంచి 17 వరకు సాయుధ పోరాట ఉత్సవాలను నిర్వహించాలన్నారు. పట్టణాలతో పాటు గ్రామ గ్రామాన సీపీఐ జెండాలను ఎగరవేయాలని సూచించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4,500 మంది అమరుల య్యారని గుర్తు చేశారు. అంతకు ముందు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, ఎరుగు రాల భూమేశ్వర్, వెన్న సురేష్, ఎర్రదండి భూమయ్య, మహ్మద్ మౌలానా, ఎండీ ముక్రం, మహ్మద్ ఉస్మాన్, కొక్కుల శాంత, అన్నం రాధా, మాడిశెట్టి కిరణ్, కొండ రాజయ్య, సనిగారపు ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా జగ్గనిఒర్రె



ప్రమాదకరంగా మారిన జగ్గనిఒర్రె

- వర్షాలకు కూలుతున్న రక్షణగోడ
- ఆందోళనలో స్థానికులు

మల్యాల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మల్యాలోని జగ్గనిఒర్రె ప్రమాదకరంగా మారింది. వర్షాలకు ఒర్రె రక్షణ గోడ కూలుతుండడంతో స్థానికు లు ఆందోళన చెందుతున్నారు. ఒర్రెగడ్డ ప్రాంతం నుంచి హనుమాన్ ఆలయం వరకు శిథిలమైంది. దీంతో భారీ వర్షాలకు ఒర్రె మనుగడ ప్రశ్నార్థకంగా మారనుంది. ఇప్పటికే ఈ కాలువ అభివృద్ధి చేయాలనే డిమాండ్ ఏళ్లుగా ఉండగా కొన్నాళ్ల క్రితం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పాలకులు పేర్కొన్నప్పటికీ దాని ఊసే లేకుండా పోయింది. ఈ కాలువలోనే మురుగునీరు కలుస్తుండడంతో దుర్వాసన, దోమల మధ్య స్థానికులు సహవాసం చేస్తున్నారు. తాజాగా గోడకూలి ప్రమాదకరంగా మార డంతో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



ఇటీవల వర్షాలకు కూలిన ఒర్రె రక్షణ గోడ

మరమ్మతులు చేస్తాం: శ్రీకాంత్, పంచాయతీ ఈవో, మల్యాల

జగ్గనిఒర్రెకు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. సీసీతో రక్షణగోడకు ఇంజనీరింగ్ అధికారులతో ప్రణాళిక చేయిస్తాం. కాలువలో అపరిశుభ్రత తొలగింపు చేపడుతాం. త్వరలోనే జగ్గనిఒర్రె రక్షణగోడ పనులు చేపడుతాం.

రేపు మల్లికార్జున స్వామి ఆలయం మూసివేత

ఓదెల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రసిద్ధి గాంచిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రాన్ని 7న, ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేస్తున్నట్లు కార్య నిర్వహణ అధికారి సదయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయంలో ఎలాంటి పూజలు ఉండవని, తిరిగి 8న, సోమవారం ఆలయంలో సంప్రోక్షణ అనంతరం ఉదయం 9 గంటలకు పునఃదర్శనం ఉంటుందని తెలిపారు.

ఆనందోత్సాహాల నడుమ వినాయకుల నిమజ్జనం


కలెక్టరేట్‌లో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న కలెక్టర్,అధికారులు


సిరిసిల్లలో శోభాయాత్రలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు


గంభీరావుపేటలో వినాయకుడి నిమజ్జనం..

సిరిసిల్ల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూజలు చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వినాయకుడి భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర వైభవంగా నిర్వహించి, సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, పర్యవేక్షకులు శ్రీకాంత్, రాంచందర్, ప్రవీణ్,లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్‌రావు, డీటీసీపీఓ అన్సారీ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ తెలంగాణ భవన్‌లో వినాయకా సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వినాయకునికి వీడుకోలు పలుకుతూ మానేరు వాగులో నిమజ్జనం చేశారు. సిరిసిల్ల రగుడు చౌరస్తా నుంచి శోభాయాత్రను మానేరు వాగు వరకు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ మురళి,మాజీ ఎంపీపీ రాజన్న, బీఆర్ ఎస్ నాయకులు అక్కరాజు శ్రీనివాస్, మ్యాన రవి, సందీప్, కుంబాల మల్లారెడ్డి,వరుణ్, మనోజ్, నర్సయ్య, వనజ,మాదవి,లత, తదితరులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి : ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో వినాయక నిమజ్జన వేడుకలు శుక్రవారం రాత్రి శోభాయమానంగా కొనసాగాయి. మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో గణనాథుడిని డప్పుచప్పుళ్ల నడుమ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామశివారుల్లోని నీటి వనరుల్లో నిమజ్జనం చేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌ఐలు రాహుల్‌రెడ్డి, లక్ష్మణ్ ఆధ్వర్యంలోని పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

● గంభీరావుపేట : మండల కేంద్రంతో పాటు ముస్తాఫనగర్, నాగంపేట తదితర గ్రామాల్లో గణపతి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు నిమజ్జనం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో వినాయకుడి నిమజ్జన వేడుకలు కొనసాగాయి. అనంతరం సమీప చెరువుల్లో వినాయకుడిని నిమజ్జనం చేశారు.

● ఇల్లంతకుంట : తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలు అందుకున్న గణనాథులు గంగమ్మ చెంతకు చేరారు. మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను శుక్రవారం శోభాయాత్రతో సమీపంలోని కుంటల్లో నిమజ్జనం చేశారు. పలు గ్రామాల్లో భారీ విగ్రహాలు ఏర్పాటుచేయడంతో క్రేన్ల సహాయంతో వాహనాల్లో ఎక్కించారు. యువకుల నృత్యాలు, మహిళల కోలాటాల మధ్య శోభాయాత్ర కొనసాగింది. వినాయక విగ్రహాలు వాడలకు రాగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. పలు గ్రామాల్లో వినాయకుడి లడ్డూలను వేలంపాటల్లో దక్కించుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టారు.

● వేములవాడ కల్చరల్ : నవరాత్రులు నిష్ఠతో పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జనోత్సవాలు వేములవాడ పట్టణంలో ప్రశాంతంగా ముగిశాయి. పట్టణంలోని రాజన్న ఆలయ గుడి చెరువు బాండ్‌పై ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమం గురువారం, శుక్రవారం రోజున మధ్యాహ్నం వరకు కొనసాగింది. గురువారం, శుక్రవారం రెండు రోజుల్లో సుమారుగా 400 వినాయక విగ్రహాలు గుడి చెరువులో నిమజ్జనానికి తరివచ్చినట్లు తెలుస్తోంది. ఆయా వాడల్లో ఏర్పాటు చేసిన భారీ విగ్రహాల నిమజ్జనం ఆలస్యంగా నిర్వహించారు. మండప నిర్వాహకులు రాత్రి వేళల్లో శోభాయాత్రతో విగ్రహాలు తరలించడంలో ఇబ్బందులు తలెత్తుతాయని తెల్లవారుజామున చేపట్టారు. చెక్కపల్లి బస్టాండు నుంచి గంగమ్మ ఆలయం మీదుగా భారీ విగ్రహాలను గుడి చెరువుకు తరలించారు. పలు వినాయక విగ్రహాలు విరిగిపోగా మున్సిపల్ సిబ్బంది విడిభాగాలను గుడిచెరువులో నిమజ్జనం చేశారు.

● బోయినపల్లి : గణేష్ నిమజ్జన వేడుకలు మండలంలో కన్నులపండువగా జరిగాయి. పలు గ్రామాల్లోని మండపాలలో తొమ్మిది రోజులపాటు కొలువుదీరిన గణనాథునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో డప్పు చప్పుళ్ల మధ్య స్వామివారిని ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

● రుద్రంగి : మండల కేంద్రంలో గణనాథులకు ఘనంగా వీడుకోలు పలికారు. మార్కండేయ ఆలయంలో, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుల ఉరేగింపులో సంప్రదాయబద్ధంగా భజనలు చేస్తూ నిమజ్జనం చేశారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో కోలాటాల మధ్య మట్టి గణపతిని ఉరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. మండలంలో ఏర్పాటుచేసిన గణనాథులను బతుకమ్మ కుంట చెరువులలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : తంగళ్లపల్లి మండలంలోని అంకిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను శుక్రవారం నిమజ్జనం చేశారు. అంకిరెడ్డిపల్లె గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళల కోలాటాలు వేస్తూ భక్తిభావంతో గణేశ్ శోభాయాత్రం నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు.


ఇల్లంతకుంటలో నిమజ్జనోత్సవంలో పాల్గొన్న మహిళలు


ఎల్లారెడ్డిపేటలో వినాయక శోభాయాత్ర


వేములవాడ రాజన్న ఆలయం ఎదుట భారీ గణేష్ విగ్రహాలు

వీడ్కోలుకు వేళాయే..

(5వ పేజీ తరువాయి)

విగ్రహాల నిమజ్జనం మూడవ రోజు నుంచే కొనసాగాయి. ప్రత్యేక అలంకరణలతో పాఠశాల విద్యార్థులు ఆనందంగా కోలాటం ఆడుతూ మానేరు వాగులో నిమజ్జనాలు చేశారు. జిల్లాకేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిరోజు మండపాల వద్ద దాండియా, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు సందడి చేశాయి.

వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు..

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే

వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్లలో మానేరు వాగు వద్ద శనివారం నిర్వహించనున్న నిమజ్జనానికి జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం కలెక్టర్‌తో పాటు, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తిశ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందు కు వెళ్లి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వినాయక నిమజ్జన స్థలం వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, ఇతర సౌకర్యాల విషయంలో పక్కా ప్రణాళికతో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వినాయక విగ్రహాలు వచ్చే, వెళ్లే దారిలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, వేదిక, కూర్చునేందుకు కుర్చీలు వేయించాలని, క్రేన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. కళాకారులతో ప్రదర్శన ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. వారి వెంట సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, పోలీసులు ఉన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ


రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ముస్లిం ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో శుక్రవారం సిరిసిల్ల మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో ఇస్లాంపూర్ యూత్ ఆధ్వర్యంలో ఖీర్ ఫాతిహా చేసి ముస్లింలకు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. మసీద్ కమిటీ అధ్యక్షుడు సమీ, ప్రధాన కార్యదర్శి రఫీ, మాజీ అధ్యక్షుడు ఎండీ సలీం, ఫయాజ్, అంజాద్, షాబాద్, చాంద్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

● ఇల్లంతకుంట : మహమ్మద్ ప్రవక్త జన్మదినం అయిన మిలాద్‌ఉన్‌నబీ వేడుకలను ముస్లీంలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని మసీదులలో గురువారం రాత్రి జాగారం చేశారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు సదా ఆచరణీయాలని పేర్కొంటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు నయిం, మండల నూర్‌భాషా సంఘ అధ్యక్షుడు మహమ్మద్ సలావొద్దీన్, ఆసీఫ్‌రజా, అజీం పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నేవూరిరెడ్డి(మాలీష్ పటేండ్ల) సంక్షేమ సంఘం కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. అధ్యక్షుడిగా రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా నవజీవన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోపాల్‌రెడ్డి, కార్యదర్శిగా వెంకటనర్సింహారెడ్డి, కోశాధికారిగా మహేందర్‌రెడ్డి, సలహాదారులుగా ప్రభాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బాల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, బాల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గ సభ్యులను సన్మానించారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), సెప్టెంబరు5(ఆంధ్రజ్యోతి) : వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామ శివారులోని జంపన్న చెరువు జలకళ సంతరించుకోవడంతో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువు నిండి మత్తడి దూకడం వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాములునాయక్, డైరెక్టర్ శ్రీను, నాయకులు రాజేశ్, రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి..


సమావేశంలో పాల్గొన్న యువకులు

తంగళ్లపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యువత రాజకీయాల్లోకి రావాలి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత సత్తా చాటాలని తంగళ్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు యువకులు తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు. శుక్రవారం తంగళ్లపల్లిలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రాజకీయాల్లో యువత అనే అంశంపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో మండలంలోని పార్టీలకు అతీతంగా యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు యువకులు తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు. పార్టీలు ఏమైన కాని యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. గెలిస్తే మన్ననలు పొందుతామని, ఓడితే అనుభవం వస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత బరిలోకి దిగి యువశక్తిని నిరుపించుకోవాలని ఏకగ్రీవంగా పిలుపునిచ్చారు. సమావేశంలో యువకులు మునిగెల రాజు, కట్ట రవి, కోల ఆంజనేయులు, నందగిరి భాస్కర్‌గౌడ్, గుగ్గిళ్ల అభిగౌడ్, చుక్క శేఖర్, గుగ్గిళ్ల భరత్ గౌడ్, చెన్నమనేని ప్రశాంత్, మహిపాల్‌రెడ్డి, ఎల్లం యాదవ్, యోగి, నక్క రవి, కృష్ణరెడ్డి, ఇటికల రాజు తదితరులు ఉన్నారు.

వినాయకుల వద్ద ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు


గణేష్ వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వేములవాడ అర్బన్ మండలంలోని పలు గ్రామాల్లోని గణేష్ మండపాల వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యాక్షుడు ఎర్రం రాజుతో కలిసి అనుపురంలో గణేష్ పూజలో పాల్గొన్నారు. గ్రామానికి వీచ్చేసిన ఆయనకు గ్రామస్థులు ఒగ్గుడోలు నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం గణేష్ శోభయాత్రలో పాల్గొని ఒగ్గుడోలు వాయించారు. ఈ కార్యక్రమంలో ఎర్రం ఆగయ్య, సత్తయ్య, వనపట్ల ప్రభాకర్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, పండుగ ప్రదీప్ తదితరులు ఉన్నారు.

● సిరిసిల్ల టౌన్ : గణేష్ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని వినాయక మండపాల వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. పలు వార్డులలోని మండపాల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మండపాల నిర్వాహకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను సన్మానించారు. ఆయన వెంట గ్రంథాలయం సంస్థ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెల్ముల స్వరూప తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు ఎండీ ఖాజా, దుబాల వెంకటేశం, కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఉపాధ్యాక్షుడు బొప్ప దేవయ్య, మహిళ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, పీసీసీ మాజీ కార్యదర్శి గడ్డం నర్సయ్య, నాయకులు కాముని నళినీకాంత్, వెల్ముల తిరుపతి రెడ్డి, యెర్రం మల్లయ్య, మండపాల నిర్వాహకులు ఉన్నారు.

కుంకుమ పూజలు..

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మార్గదర్శి ఫ్రెండ్స్ క్లబ్ వినాయక మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు చేశారు. అలాగే మండేపల్లిలో చైతన్య యూత్ క్లబ్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. అలాగే మండలంలో పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు జరగగా ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


తంగళ్లపల్లిలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకాలు

సిరిసిల్ల రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడాన్ని హర్షిస్తూ బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యమ్రంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యాన రాంప్రసాద్, కరీంనగర్ పార్లమెంటరీ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మీ, నవీన్, మోర్గ శ్రీనివాస్, మోర శ్రీహరి, చొప్పదండి శ్రీనివాస్, మోర రవి, దూడం సురేష్, శేఖర్; దేవరాజ్, నర్సయ్య, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలోని ప్రధాన మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బుగ్గారెడ్డి, గణేశ్, నరేశ్, బాలకృష్ణ, లక్ష్మారెడ్డి, కిరణ్‌నాయక్, భాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి, చరణ్, రంజిత్‌కుమార్, రాజు, ప్రదీప్, ఆంజనేయులు, పూర్ణిమ, లహరి, తేజశ్రీ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

● వేములవాడ రూరల్ : వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ వద్ద శుక్రవారం ప్రధాని చిత్రపటానికి బీజేపీ రూరల్ మండల కార్యకర్తలు క్షీరాభిషేకం నిర్వహించారు. మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పర్శరాములు, అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శులు తోట శేఖర్, వనపర్తి పర్శరాములు, మండల ఉపాధ్యక్షుడు లింగంపల్లి కుంటయ్య, కార్యదర్శులు మంద రాజేందర్ నాయకులు ఉప్పుల గౌతమ్, ఆది జలందర్, సింగరవేణి హరీష్, చొప్పరి కరుణాకర్, ముస్కం సంజీవ్, ఆవునూరి తిరుపతి, గుండెల్లి వేణుగోపాల్, జంగిటి శ్రీనివాస్, దుద్దేటి వర్ధన్, మంద నిశాంత్, జయారపు పవన్ పాల్గొన్నారు.

● కోనరావుపేట : మండల కేంద్రంలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ, గొట్టే రామచంద్రం, పల్లం అన్నపూర్ణ, జయశ్రీ, ముష్టం శ్రీనివాస్, జింక వెంకటి, మోత్కు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

● ఇల్లంతకుంట : మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్, మాజీ అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్, నాయకులు మ్యాకల మల్లేశం, కొలనూరి ముత్తక్క, అమ్ముల అశోక్, పినకాని అనిల్, తుమ్మనపల్లి కమలాకర్‌రావు, కాంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : మండల కేంద్రంలో ప్రధాని చిత్రపటానికి బీజేపీ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, కౌన్సిల్ సభ్యుడు కోలా అంజనేయులు, కోశాధికారి ఆసాని లింగారెడ్డి, నాయకులు కాసుగంటి రాజు, ఇటికల రాజు, రెడ్డిమల్ల ఆశీర్వాద్, సామల బాల మల్లేశం, నేవూరు సురేష్ రెడ్డి, గోనపెల్లి శ్రీనివాస్, కరణ గణేష్, గుర్రం రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సిరిసిల్లలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

గంభీరావుపేట : మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జీఎస్టీలో సంస్కరణలు చేపట్టి మార్గాన్ని మరింత సుగమం చేసినందుకు నరేంద్ర మోదీ చిత్రపఠానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్, మాజీ అధ్యక్షుడు గంట అశోక్, మండల ప్రదాన కార్యదర్శి మల్లేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు రాజుగౌడ్, దేవేందర్, సత్యనారాయణ, శ్రీనివాస్, మోహన్, నాగరాజు, స్వామి, జమున, నర్సింలు, రవీందర్, తిరుపతి, శ్రీధర్, మహేష్ తదితరులు ఉన్నారు.

● వేములవాడ టౌన్ : దేశ అభ్యున్నతి కోసం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీని తగ్గించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపి నాయకులు శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించారు. బీజేపి మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో నంది కమాన్ చౌరస్తా వద్దకు కార్యకర్తలు తరలివచ్చి మోదీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్, మోహన్‌రావు నాయకులు గుండెకార్ల లక్ష్మణ్, శంకర్, భాస్కర్, నర్సయ్య, సంజీవరెడ్డి, పవన్, భాను, ప్రశాంత్ ఉన్నారు.

● రుద్రంగి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రుద్రంగి మండల కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వేంకటేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వేంకటేష్ మాట్లాడుతూ గణపతి, దసరా, దీపావళి పండుగల కానుకగా దేశ ప్రజలందరికి జీఎస్టీ తగ్గింపు చేయడం చాలా శుభ పరిణామామని, రాబోయో 15 సంవత్సరాలు నరేంద్రమోదీ దేశ ప్రజలకు సేవ చేస్తారని అన్నారు. నిత్యావసర వస్తువులపైన జీఎస్టీని 5శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. ఆరోగ్య, జీవీత బీమాలపైన జీఎస్టీని పూర్తిగా రద్దు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వేంకటేష్, పడాల గణేష్, పెద్ది శ్రావణ్, మీసాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆందోళన


వీర్నపల్లిలో యూరియా కోసం వేచి ఉన్న రైతులు


ఇల్లంతకుంటలో వినాయకుడి విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వీర్నపల్లి మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు శుక్రవారం బారులు తీరారు. గంటల తరబడి నిరీక్షించారు. ఎరువు లభించకపోవడంతో ఆందోళన చేపట్టారు. సంబంధిత శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అక్కడకు చేరుకోవడంతో వాగ్వాదానికి దిగారు. అందరికీ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయడంతో శాంతించారు. రైతుకు ఒక బస్తా చొప్పున పంపిణీ చేశారు.

● ఇల్లంతకుంట : యూరియా కొరత తీర్చాలని వేడుకుంటూ బీఆర్‌ఎస్ నాయకులు వినాయకుడి విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. మండలంలోని పలుగ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న వినాయక విగ్రహంవద్దకు చేరుకొని రాగటి రమేష్ ఆధ్వర్యంలో వినతిపత్రంఇచ్చారు. ఉపసర్పంచ్‌ల ఫోరంమాజీ అధ్యక్షుడు సాదుల్, మాజీ ఎంపీటీసీ సావనపెల్లి వనజఅనీల్‌కుమార్, గుండేటి ప్రశాంత్, మల్యాల రాజశేఖర్, దయ్యాల మహేష్, సమీర్, విక్కీ, గుర్రం తిరుపతిరెడ్డి, పండుగ వేణు, నందు, పండుగ అర్జున్, లింగంపల్లి బాబు, చింటు, కిరణ్, నవీన్, సన్ని, అఖిల్, ఇమ్రాన్, మహేష్, రవి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం


ఎల్లారెడ్డిపేటలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు


రుద్రంగిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండల కేంద్రాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎంఈవో కృష్ణహరి, నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్, రాంరెడ్డి, బాబు, బాలయ్య, శ్రీనివాస్, తిరుపతి, గిరిధర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, పద్మారెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● రుద్రంగి : రుద్రంగి మండల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో యాజమాన్యం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అలాగే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో కారస్పాడెంట్ ఎలిగేటి నరేష్, తిపిరెడ్డి వేంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, అంబటి శంకర్, యాదగిరి, కర్నవత్తుల దేవేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ హరినాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.